తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
శుక్రవారం 19 ఏప్రిల్ 2024
పేజీలు 8







## బి బీఫామ్ అందుకున్న బి ఆర్ఎస్ ఎంఎ అభ్యర్థి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:** నిజామాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా ఈ రోజు తెలంగాణ భవన్ లో కేసీఆర్ గారి చేతుల మీదుగా బి ఫామ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్.. హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,గణేష్ బిగాల ,రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి,ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్,కల్వకుంట్ల సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి,జెడ్పి చైర్మన్లు విఠల్ రావు,దావ వసంత,అలీం ,ప్రభాకర్ రెడ్డి కరిపే రాజు వంజరి తదితరులు పాల్గొన్నారు.



# కవిత బాటలో అరవింద్..?

అరవింద్ ప్రవర్తన పై సొంత పార్టీలోనే విమర్శలు



నచ్చని ప్రశ్న వేస్తే జర్నలిస్టులపై ఎదురుదాడి

కవిత మార్గంలోనే అరవింద్ అంటు కామెంట్లు

ప్రజలకు అందుబాటులో లేకపోవడమే కారణం

చెప్పిందే రాయాలా... నచ్చింది రాసుకో...

నోరా నోరా ఓటు కాపాడుకో...

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

అయనోక యువ నాయకుడు. రాజకీయాల్లో అడుగు పెట్టడమే హంగామా సృష్టించారు. మీడియా, పత్రికలలో పెద్ద పెద్ద ప్రకటనలతో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున తన రాజకీయ భవిష్యత్తును పరోక్షంగా చెప్పుకున్నారు. అందుకు మీడియా వ్యవస్థనే వేదికగా చేసుకున్న సంగతి జగమెరిగిన సత్యం. తండ్రి వారసత్వం కాక, అయన పార్టీ కాకుండా కొత్త పార్టీ నుంచి స్వయనా సొంత నిర్ణయంతో అడుగులు వేసారు. అదే నమ్మకంతో యువత, కాషాయానికి అనుకూలంగా ఉన్న ప్రతి ఒక్కరు భావించారు. అప్పటికే యువనేత రాజకీయాల్లోకి వస్తే ఉపాధి అవకాశాలు, వృత్తిపరమైన అవకాశాలు పెరగడమే కాకుండా డిల్లీలో గల్లీ లొల్లి వినిపించి సమస్యలు పరిష్కారిస్తారని ఆశించారు. మరోపక్క పసుపుబోర్డు, షుగర్ ఫ్యాక్టరీ సమస్యలు పరిష్కారం అయితే రైతులకు గిట్టుబాటు, రైతు కూలీలకు పని, బోర్డు వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని భావించి అయనపైనే ఆశలు పెంచుకున్నారు. అనుకున్నదే తడావుగా బరిలో నిలిచిన అ యువకుడు, అప్పటి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి, సిట్టింగ్ ఎంపి, స్వయనా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కూతురు కవితను ఒడించి అయనకు పట్టం కట్టారు. ఇంతకు అయనేవరో అర్థం అయి ఉంటుంది కదా. అయనే ధర్మపురి అరవింద్. ప్రస్తుతం నిజామాబాద్ సిట్టింగ్ ఎంపి. ఇప్పుడు అదే బిజెపి టికెట్‌పై మరోసారి నిజామాబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేస్తున్నారు. ప్రచారంలో అభ్యర్థులకు దీటుగా దూసుకుపోతున్నారు. అయన గురించే ఈ ప్రస్తావన. ఇంతకు ఏందుకు అనుకుంటున్నారా... అయితే ఈ స్టోరీ చదవాల్సిందే మరి.

మిగతా 2లో..

## మొదటి రోజు రెండు నామినేషన్లు






**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:** పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి సత్యనారాయణ, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా భుక్యానందు నామినేషన్ లు వేశారని వివరించారు.

## బిజెపి మాలల ను మోసం చేసే పార్టీ



-బిజెపికి ఓటు అడిగే అర్హత లేదు.

-తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:** బిజెపి పార్టీ మాలలను మోసం చేసే పార్టీ అని,

మిగతా 2లో..

## తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (తెమ) కమిటీ ఎన్నిక







**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:** జిల్లా

మిగతా 2లో..

## తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (తెమ) కమిటీ ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి..)

అధ్యక్షులుగా సుంకరి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా సంఘంకార్ ధనుంజయ్, కోశాధికారిగా పులి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికైన వారికి గురువారం టీయుడబ్ల్యుజె జిల్లా కమిటీ తరపున నియామక పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు)కు తెమ అనుబంధంగా పని చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ను ను బలోపేతం చేయడంలో భాగంగా జిల్లాలో కొత్త కమిటీని ఎంపిక చేయడం జరిగిందన్నారు. . జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై స్పందించి పని చేయాలని తెమ నూతన బాద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బొబ్బిలి నర్సయ్య,జి.ప్రమోద్,నిజామాబాదు ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్,ఉపాధ్యక్షులు జెట్టి గోవిందరాజు,టీయూడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ,కోశాధికారి సిరిగాద ప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాకాల నర్సింలు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షలకు వన్ టైం ఛాన్స్

**తెలంగాణ యూనివర్సిటీ ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**
తెలంగాణ వర్సిటీ పరిధిలోని 2011 నుండి 2016 వరకు డిగ్రీ- (వై డబ్ల్యూ ఎస్) అనుతీర్ణత సాధించిన విద్యార్థులకు వన్ టైం ఛాన్స్ ఇవ్వడం జరిగిందని పరీక్షల నియంత్రణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బి ఏ./ బీకాం./ బీఎస్సీ./ బీబీఏ./ బి ఏ(ఎల్) కోర్సులకు ఒకటవ, రెండవ, మూడవ సంవత్సరపు బ్యాక్ లాగ్ పరీక్షలకు వన్ టైం ఛాన్స్ ఇవ్వడం జరిగింది. ఈ పరీక్షలు జూన్ మరియు జూలై లో జరుగుతాయని పరీక్ష ఫీజు తేదీ అపరాధ రుసుము లేకుండా 02-05-2024 వరకు 100 రూ అపరాధ రుసుముతో తేదీ=03-05-2024 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా 2016 నుండి 2019 వరకుడిగ్రీ (సి బి సి ఎస్) -కోర్సులకు వన్ టైం ఛాన్స్ ఇవ్వడం జరిగింది ఆ వివరాలు బి ఏ./ బీకాం./ బీఎస్సీ./ బిబిఏ./ ఈ కోర్సులకు ఒకటవ రెండవ మూడవ నాలుగవ ఐదవ ఆరవ సెమిస్టర్ మరియు బ్యాక్ లాక్ పరీక్షలకు వన్ టైం ఛాన్స్ ఇవ్వడం జరిగింది. పరీక్ష ఫీజు వివరాలు అపరాధ రుసుము లేకుండా 02-05-2024 వరకు చెల్లించవచ్చని అపరాధ రుసుముతో తేదీ=03-05-2024 చెల్లించవలసి ఉంటుంది.పూర్తి వివరాల కోసం తెలంగాణ వర్సిటీ వెబ్ సైట్ లో పొందుపరచడం జరిగిందని పరీక్షల నియంత్రణ అధికారిని ఆచార్య ఎం. అరుణ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ముంబైలో లిమణిపూర్ దారుణంపై పుస్తకావిష్కరణ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 18:**



ప్రఖ్యాత రచయిత డాక్టర్ సయ్యద్ హమీద్, క్లిఫ్టన్ డిసోజా లు రచించిన “కొనసాగుతున్న మణిపూర్ సంఘర్షణ మరియు సంక్షోభంపై సంగ్రహం” అనే ఇంగ్లీష్ పుస్తకావిష్కరణ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సొసైటీ అండ్ సెక్యులరిజం, సిటిజన్స్ ఫర్ పిస్ అండ్ జస్టిస్ లచే గురువారం ముంబై ప్రెస్ క్లబ్ లో జరగింది. ఇందులో నగరంలోని ప్రముఖులైన డాక్టర్ ప్రకాశ్ లూయిస్, ఫాదర్ ఫ్రజెర్ మస్కరేహన్స్, తీస్తా సెతాల్వాడ్, నేహా దబాడే, డాల్ఫీ డిసోజా, కల్పన శర్మ తదితర్లు పాల్గొని ప్రసంగించారు. మణిపూర్ నరమేధానికి ఇంచుమించు సంవత్సరం కానుంది అయిన హింస కొనసాగడం దౌర్భాగ్యం. దీని పరిణామాలు దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా కొద్దోగొప్పో అదే తీరులో కనిపించడం కూడా దౌర్భాగ్యంగా ఉందని మేధావులు వాపోయారు. ఈ పుస్తకం ప్రముఖ్యంగా మణిపూర్ లోని గ్రౌండ్ ఘటనలపై ఆధారపడి ఉందన్నారు. అక్కడ కూకీ నాగా మెయితీల సమస్య కాదని ముమ్మాటికీ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిందని వారన్నారు. పీడిత సముదాయాల మధ్య సంవాదం (చర్చ) జరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ పుస్తకాన్ని అందరు చదవాలి చదవించాలని కోరారు. మణిపూర్ బయటవున్న ప్రపంచం బాధితులకు అన్ని రకాల మద్దతును కూడగట్టేందుకు కృషి చేయాలని వక్తలు కోరారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా మణిపూరీల గోస పట్టించుకోక పోవడం దుర్మార్గమని అన్నారు. ప్రస్తుతం “సోషల్ మీడియా” ప్రజల పక్షాన నిలిచి అట్టి దారుణాన్ని బయటి ప్రపంచానికి అందించిదన్నారు.

# కవిత బాటలో అరవింద్..?

(మొదటిపేజీ తరువాయి..)

**కవిత బాటలో అరవింద్...**

స్వారీ కవిత బాటలో అరవింద్ అంటే కేసుల గురించి కాదండీ. ఎన్నికల్లో పోటీ, రాజకీయ వ్యవహారాల్లో పోలిక. వ్యవహార శైలీలో తీరు. అన్నింటికి మించి ఇద్దరు ఉద్దండ నేతల వారసులు. ఒక్కరు సిఎం అవ్వలని ప్రయత్నం చేసి విఫలం అయిన ధర్మపురి శ్రీనివాస్ తనయుడు ధర్మపురి అరవింద్ కాగా, మరోకరు సిఎం అయిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తనయ కల్వకుంట్ల కవిత. వీరే ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో హాట్ టాపిక్‌గా మారారు. అన్ని రాజకీయ పార్టీలతో పాటు సాదారణ ఓటర్లు, రైతులలో కూడా ఒకే ఒక టాక్. వాట్ ఈజ్ అరవింద్. అయిదేళ్ల కాలంలో జిల్లాకు లేదా పార్లమెంట్ నియోజక వర్గానికి ఏం చేసారనే ప్రశ్న చర్చోపచర్చలుగా సాగుతుంది. ముఖ్యంగా నిజామాబాద్ ఎంపిగా పని చేసిన కవిత అయిదేళ్ల పాటు సాదారణ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో లేకపోవడం. నేతలు, నాయకులు ఏం పని కోసం వచ్చిన గంటల తరబడి నీరిక్షణ. తన వద్ద పని చేసే పిఎలు లేదా వివిధ విభాగాలకు బాధ్యులుగా వ్యవహారించిన వారికి అ పనులు అప్పగించడంతో పనులలో తీవ్ర జాప్యం జరిగింది. అన్నింటికి మించి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కీలక పదవుల్లో ఉన్న నేతలు స్వయనా సిఎం కూతురు కావడంతో కలువడానికి వస్తే గంట నుంచి సుమారు రెండున్నర గంటల పాటు వేచి చూడాల్సిన పరిస్థితి. ఇక ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు చివరకు రైతులు, కార్మికులు వచ్చిన పడిగాల్పులు తప్పలేదు. దీనికి తోడు అయా విభాగాలకు బాధ్యులుగా ఉన్న వారు అసలు సమస్యను అమె చివికి చేరకుండా చేసారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అయినప్పటికి అసలు విషయాలు తెలుసుకొని పరిష్కారించాల్సింది పోయి వాటిని పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి.

ఇలాంటి వ్యవహార శైలి, విధానాలు ఎన్నికల్లో అమెకు శాపంగా మారాయి అనేది ఇప్పుడు జరుగుతున్న చర్చ. ఇలా సొంత పార్టీలోనే పూర్తి వ్యతిరేకత మొదలు అయింది. ఇదే దారిలో ఎంపి అరవింద్ సైతం వ్యవహారించారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. సొంత పార్టీలోనే అంతర్గత వ్యతిరేకత బయటకు కనిపించకపోయిన లోలోలన రగులుతున్నారనే వాదనలు ఉన్నాయి. కార్యకర్తల సంగతి ఏలా ఉన్న పార్టీలోని కీలక నేతలను మాట్లాడించే పరిస్థితులు లేవనే విమర్శలు ఉన్నాయి. డిల్లీ పెద్దలతో ఉన్న సఖ్యత కారణంగా జిల్లాలో ఉన్న నేతలు సైతం ఎంపి మాటనే వేదం అనేలా వ్యవహారిస్తున్నారు. కానీ బయటకు రాగానే తలలు పట్టుకొని ఇదేం ఖర్మరా బాబు అంటు బహిరంగంగానే వ్యాఖ్యనించడం విశేషం. ఇప్పటికే ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి తీరు విమర్శల పాలు చేయగా, బాల్కొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒటమి పాలైన అన్నపూర్ణ, ఆమె తనయుడు మల్లీఖార్జున్ రెడ్డి అంటిముట్టనట్లుగా వ్యవహారిస్తున్నారు. రూరల్ నుంచి పోటీ చేసిన దీనేష్ బిజెపి జిల్లా సారధి కావడంతో అన్నితానైనట్లు నడుస్తున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కనీస మర్యాద లేదని, చెప్పింది వినడం తప్పా, తమ మాటకు విలువ లేదనే బహటంగానే వ్యాఖ్యనిస్తున్నారు. గతంలో కవితపై ఇదే తరహాలో విమర్శలు రావడం చివరకు ఒటమి పాలవడమే ఇప్పుడు ఎన్నికలపై చర్చ జరుగుతుంది.

**చెప్పిందే రాయాలా...?**

రాజకీయాలలో అడుగు పెట్టాలని నిర్ణయించుకున్న అరవింద్ మీడియా, పత్రికలలో ప్రకటనలు ఇచ్చి, వారి రాతల ద్వారానే ప్రజల్లోకి వచ్చారు. అప్పటికే మీడియా ప్రపంచంలో పేరున్న ధర్మపురి శ్రీనివాస్ తనయుడు కావడంతో జర్నలిస్టులు సైతం ప్రతినిత్యం అక్షర రూపం ఇచ్చారు. ఇలా రాజకీయాల్లో వచ్చి జనం మధ్య నిలిచిన అరవింద్ ఇప్పుడు మీడియా అంటే చెప్పింది మాత్రమే రాయాలి. మిగతదంతా నా ఇష్టం అన్నట్లు వ్యవహారించడం గమనర్హం. దానికి తోడు భాష, శైలి సైతం ఇబ్బందులకు గురి చేసేలా ఉండటం విశేషం. ఇటీవల అంజనేయ స్వామి మాలలో ఉన్న జర్నలిస్టు పట్ల సైతం అలాగే వ్యవహారించడం వివాదస్పదం అయింది. గతంలో ఓ జర్నలిస్టుకు తుపాకి చూపి భయపెద్దటం లాంటి సంఘటన తెలిసిందే. మరోపక్క నాగారంలో ఈ వ్యవహారంలో ఇష్టారాజ్యంగా రాస్తే, ఏం చేసిన జర్నలిస్టులపై దాడి చేయండని చెప్పడం లాంటి సంఘటనలు బాగానే ఉన్నాయి. ఇకపోతే ఇటీవల బిజెపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సైతం ఎమ్మెల్సీ కవిత గురించి ప్రశ్నిస్తే తనదైన శైలిలో వ్యాఖ్యనించారు. “నీ ఇష్టం ఉంటే రాసుకో, లేకుంటే లేదు. లేదంటే వ్యతిరేకంగా రాసుకో” అంటు చెప్పడంతో విలేకరులు అంతా నివ్వేరపోయారు. కవిత సైతం జర్నలిస్టుల విషయంలో వారి ఇళ్ల స్థలాల విషయంలోనూ ఇలాగే వ్యవహారించారు. ఇటీవల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయమై జిల్లా అధికారిని సంప్రదించగా వెకిలి నవ్వులు నవ్వారు. అంటే జర్నలిస్టులు అంటే ఏంత చిన్నచూపా లేక మరికేమైనా ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఓటరు మహాశయా..?**

ఏ నాయకుడైనా ఏంతటి నాయకుడైనా జనం నుంచి తిరుగుబాటు వచ్చిన వ్యతిరేకత వచ్చిన ఒటమి తప్పదు. ఎన్నికల్లో ఉన్న ప్రవర్తన గెలిచిన తర్వాత లేకపోవడంతో ఓట్లు వేసిన వారు, ఎన్నికల్లో పని చేసిన వారు, చివరకు పార్టీ నాయకులు సైతం నివ్వేరపోతున్నారు. దీంతో అయిదేళ్ల పాటు మౌనం వహించి ఎన్నికల సమయంలో తమ అక్కసును ఓటింగ్ రూపంలో వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో స్వయనా ముఖ్యమంత్రి కూతురు అయిన కల్వకుంట్ల కవితను ఒటిమి పాలు చేసిన సంగతి తెలిసిందే. మరి ఈ ఎన్నికల్లో ఓటర్లు ఏం తీర్పు చెప్పుతారో వేచి చూద్దాం మరి.

# బిజెపి మాలలను మోసం చేసే పార్టీ

(మొదటిపేజీ తరువాయి..)



మాలలను ఓటు అడిగే అర్హత బిజెపి పార్టీకి లేదని, భారత రాజ్యాంగాన్ని మార్చుతామని అహంకారాపూరితమైన మాట్లాడే బిజెపి పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని తెలంగాణ రాష్ట్ర మాలల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించేందుకు మాలల సంఘాల ప్రతి సభ్యుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు ఆయుధం ద్వారానే తగిన బుద్ధి చెప్తామని ఆయన అన్నారు. ముఖ్యంగా బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాలలకు అన్యాయం చేసిండ్రు. తెలంగాణ రాష్ట్రంలో మాలల జనాభా 80 లక్షలు ఉన్న సంగతిని కిషన్ రెడ్డి మర్చిపోయినారని, రాష్ట్రంలో ఎస్సీ రిజర్వుడు లోక్ సభ స్థానాలు మూడు ఉంటే ఆ మూడింటిని కూడా మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన వారికే కేటాయించడం మరియు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక సీటు ను కూడా మాదిగ సామాజక వర్గానికే కేటాయించడం కిషన్ రెడ్డి దుర్మార్గమని వారి దుర్బుద్ధిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ భరత్ మాదిగ కు, పెద్దపల్లి గోమాసే శ్రీనివాస్ మాదిగకు, వరంగల్ ఆరూరి రమేష్ మాదిగకు, కంటోన్మెంటు వంశి తిలక్ మాదిగకు కేటాయించి మాలలకు తీవ్ర అన్యాయం చేసిన బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలలు చిత్తుచిత్తుగా ఓడించాలని, 80 లక్షల మంది మాలల మనోభావాలను దెబ్బతీసిన కిషన్ రెడ్డిని, బడుగు బలహీన వర్గాల సామాజిక వర్గానికి చెందిన మహనీయుల జయంతిలలో విగ్రహాలకు, చిత్రపటాలను పూలమాలవితి నివాళు లర్పించకుండా అవమానపరిచిన నిజామాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను మాలల సంఘాల నాయకులు ప్రతి సభ్యుడు వారిని ఓడించడానికి ముక్తకంఠంతో సిద్ధంగా ఉండి భవిష్యత్ కార్యక్రమం రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు.అందరూ మాలలను కిషన్ రెడ్డి తో పాటు బిజెపి అభ్యర్థులు ఓట్లు అడిగే హక్కు లేదని,ప్రతి నియోజకవర్గంలో ఉన్న మాలలు బిజెపి పార్టీని అడ్డుకోవాలని, బిజెపి పార్టీలో ఉన్న మాలలు అందరు కూడా బయటకు రావాలని బిజెపి పార్టీకి వ్యతిరేకంగా పనిచేయాలని, సూచించారు.

దేశవ్యాప్తంగా బిజెపి పార్టీకి 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చుతమన్న బిజెపి పార్టీ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంలో మందకృష్ణ మాదిగ నోరు మెదపకుండా ఉన్నాడంటే మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని కోట్ల రూపాయలకు బిజెపి కాళ్ల దగ్గర పెట్టిన మందకృష్ణ మాదిగ, మందకృష్ణ మాదిగ చెప్తే ,వినేవారు ఎవ్వరు కూడా లేరని,నీ మాటలను నమ్మరని,నివ్వు మోసకారివని, నీ ప్రజలే నిన్ను నమ్మరని, మాలల పై చేసే అబద్ధపు ప్రచారానీ ,నీ వైఖరినీ, మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అభ్యర్థులను ఓడించడానికి మాలలు అందరు కూడా ఏకం కావాలని, చిత్తుచిత్తుగా ఓడిస్తామని “”మాలల పంతం బిజెపి అంతం”” బిజెపి ,పార్టీ అభ్యర్థుల అంతం అనే నినాదంతో బిజెపి పార్టీని భూస్థాపితం చేయడానికి కంకణం కట్టుకుంటామని బిజెపి పార్టీ అభ్యర్థులను మాలలు చిత్తుచిత్తుగా ఓడిస్తామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జెఏసి చైర్మన్ చెరుకు రామ్ చందర్ హెచ్చరించారు.

